This Question Paper contains 4 Printed Pages.

**New Syllabus**

**22T(A)**

# SOCIAL STUDIES, Paper-II

*(Telugu version)*

**Parts A and B**

**Time : 2.45 Hours]** **[Maximum Marks : 40**

**సూచనలు :**

1. మీకివ్వబడిన **2** గం॥ **45** ని॥ల సమయంలో **15** ని॥ల సమయం ప్రశ్నాపత్రం చదివి అవగాహన చేసుకోవడానికి కేటాయించబడినది.
2. మీకిచ్చిన జవాబు పత్రంలో **'Part-A'** కు చెందిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
3. **ప్రపంచ** పటాన్ని **'Part-A'** జవాబు పత్రానికి జతచేయాలి.

---

## Part - A

***Time : 2.15 Hours*** ***Marks : 35***

**సూచనలు :**

1. **'Part-A'** లో మూడు సెక్షన్లు **I, II, III** ఉన్నాయి.
2. **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

### సెక్షన్ - I

*7×1=7* మార్కులు

**సూచనలు :**

(i) **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

(ii) ప్రతి ప్రశ్నకు **1** మార్కు.

(iii) ప్రతి ప్రశ్నకు 1–2 వాక్యాలలో సమాధానం రాయండి.

1. USSR తీవ్ర ఆర్థిక మాంద్యం నుండి ఎలా తప్పించుకోగలిగింది?
2. నల్ల జాతి అమెరికన్లు 1960లో పౌర హక్కుల ఉద్యమం ఎందుకు చేయవలసి వచ్చింది?
3. 'తెలికం విప్లవం' దేనికి దోహదపడింది?
4. ఎన్నికల సంఘం రాజకీయ పార్టీలు, అభ్యర్థులను సూచించేలా గుర్తులు కేటాయించుటకు గల ముఖ్య ఉద్దేశ్యమేమి?

5. సమాఖ్య వాదం లక్షణాలు వ్రాయుము.

* క్రింది గ్రాఫ్‌ను పరిశీలించి 6, 7 ప్రశ్నలకు జవాబులు వ్రాయుము.




**గ్రాఫ్ : అమెరికా, రష్యాల వద్ద అణ్వాయుధ నిల్వలు**

6. 1955–2005 మధ్య కాలంలో ఏ దేశం యొక్క అణ్వాయుధాల సంఖ్య ఎక్కువగా ఉన్నది?

7. 1985 సం॥ తరువాత నుండి అణ్వాయుధాల నిల్వలలో తగ్గుదల ఎందుకు వచ్చింది?

## సెక్షన్ – II

*6×2=12* మార్కులు

**సూచనలు :**

(i) **అన్ని** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

(ii) ప్రతి ప్రశ్నకు **2** మార్కులు.

(iii) ప్రతి ప్రశ్నకు **4–5** వాక్యాలలో సమాధానం రాయండి.

8. ఒక దేశం తన పొరుగు దేశాలతో స్నేహపూరిత సంబంధాలను కలిగి ఉండటానికి నీవు యిచ్చే సూచనలు ఏవి?

9. రాజ్యాంగ ముసాయిదా రూపకల్పనలో అంబేద్కర్ పాత్రను గురించి వ్రాయుము.

10. ఇటీవలి కాలంలో ప్రాంతీయ పార్టీలు బలోపేతం కావటానికి దారితీసిన పరిస్థితులేవి?

11. పర్యావరణ పరిరక్షణకు సంబంధించి రెండు నినాదాలు రూపొందించండి.

12. అసోం (అస్సాం) ఉద్యమానికి గల ప్రధాన కారణాలను వ్రాయండి.

13. భారతదేశ అవుట్‌లైన్ పటం గీయుము.

## సెక్షన్ - III

4×4=16 మార్కులు

సూచనలు :

(i) అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

(ii) ప్రతి ప్రశ్నకు **4** మార్కులు.

(iii) ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసులుబాటు (Internal choice) కలదు.

(iv) ప్రతి ప్రశ్నకు 8–10 వాక్యాలలో సమాధానం రాయండి.

**14.** జర్మనీలో నాజీజం ప్రాబల్యం పెరగడానికి దారితీసిన పరిస్థితులేవి?

**లేదా**

పార్లమెంటరీ తరహా ప్రభుత్వం, అధ్యక్ష తరహా ప్రభుత్వం కంటే ఎలా భిన్నమైందో పేర్కొనుము.

**15.** క్రింది పేరాను చదివి, అర్థం చేసుకొని వ్యాఖ్యానించుము.

ఐక్యతను, దేశ సమగ్రతను కాపాడి, నిలపటంలో కూడా భారతదేశం విజయవంతమైంది. దేశంలోని అంతులేని వైవిధ్యత కారణంగా అది విచ్ఛిన్నం కావటానికి అనువైన దేశమని అందరూ భావించారు. అలా కాకపోవటం అన్నది ఇతర దేశాలకు చక్కని గుణపాఠంగా ఉపయోగపడుతుంది.

**లేదా**

క్రింది పేరాను చదివి, అర్థం చేసుకొని వ్యాఖ్యానించుము.

భారతదేశంలోకి స్వేచ్ఛగా విదేశీ పెట్టుబడులు, వస్తువులను అనుమతించేలా భారత ఆర్థిక విధానం బలవంతంగా సరళీకృతం చేయబడింది. ఇంకొక వైపు కొత్త సామాజిక వర్గాలు మొదటిసారిగా తమ రాజకీయ అకాంక్షలను సాధించుకోటానికి ప్రయత్నించసాగాయి. అంతేగాకుండా రాజకీయ జీవితంలో మతపర జాతీయవాదం, మతం పేరుతో రాజకీయ సమీకరణలు ముఖ్యాంశాలుగా మారాయి. వీటన్నిటి కారణంగా భారతీయ సమాజం తీవ్ర కల్లోలానికి లోనయ్యింది. ఈ మార్పులను అర్థం చేసుకొని వాటికి అనుగుణంగా మారే ప్రయత్నంలోనే ఇంకా మనం ఉన్నాం.

**16.** క్రింద యివ్వబడిన ప్రాంతాలను మీకివ్వబడిన **ప్రపంచ** పటంలో గుర్తించండి.

(a) న్యూయార్క్ (b) మయన్మార్

(c) ఆస్ట్రియా (d) అలస్కా

**లేదా**

(a) మాస్కో (b) చైనా

(c) ఈజిప్టు (d) ఫ్రాన్స్

17. క్రింది పట్టికను పరిశీలించి, విశ్లేషిస్తూ ఒక పేరాను వ్రాయుము.

| 2011లో మొత్తం ఉద్గారాల విడుదలలో ర్యాంక్ | దేశం | 2011లో శక్తి వినియోగంలో మొత్తం కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాల విడుదల (మిలియన్ మెట్రిక్ టన్ను) | 2011లో శక్తి వినియోగంలో తలసరి కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాల విడుదల (మెట్రిక్ టన్ను) |
|---|---|---|---|
| 1 | చైనా | 8715.31 | 6.52 |
| 2 | అమెరికా సంయుక్త రాష్ట్రాలు | 5490.63 | 17.62 |
| 3 | రష్యా | 1788.14 | 12.55 |
| 4 | భారతదేశం | 1725.76 | 1.45 |
| 11 | యునైటెడ్ కింగ్‌డం | 496.80 | 7.92 |
| 15 | ఇండోనేషియా | 426.79 | 1.73 |

**లేదా**

క్రింది పట్టికను పరిశీలించి, విశ్లేషిస్తూ ఒక పేరాను వ్రాయుము.

**జాతీయ వార్షిక రక్షణ వ్యయము (మిలియన్ డాలర్లలో)**

| దేశం \ సంవత్సరము | 1933 | 1934 | 1935 | 1936 | 1937 | 1939 |
|---|---|---|---|---|---|---|
| బ్రిటన్ | 455 | 480 | 595 | 846 | 1263 | 1817 |
| జర్మనీ | 253 | 299 | 381 | 2600 | 3600 | 4400 |